ప్రజాశక్తి
సోమవారం 10 మార్చి 2025



పార్టీ పూర్వ వైభవానికి కృషి : వైసిపి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :వైసిపి పూర్వ వైభవానికి కలిసికట్టుగా కృషి చేయాలని మండల వైసిపి కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసింహ తెలిపారు. వలేటివారిపాలెం వైసిపి కార్యాలయంలో నూతన మండల కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మీనరసింహ మాట్లాడారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే రోజుల్లో విజయం సాధించొచ్చన్నారు.కార్యకర్తలు నాయకులు మండల వైసిపి కన్వీనర్ అనుమోలు లక్ష్మీ నరసింహను సత్కరించారు వైసిపి నాయకులు చింతలపూడి రవీంద్ర కాకు వెంకటస్వామి నల్లమోతు చంద్రమౌళి అంజయ్య నాగిరెడ్డి శివరామిరెడ్డి గుత్తా గోపి నవకోటయ్య యానాది ఓబుల్ కొండ ఉన్నారు.

లక్ష్మీనరసింహను సన్మానిస్తున్న నాయకులు

కరెంట్ బిల్లులు భారీ వడ్డన..!

ప్రభుత్వం కరెంట్ ఛార్జీలు పెంచబోదని చిలకపలుకులు పలు కుతోంది. ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలను బాదేస్తున్నారు. డిసెంబర్ నుంచి ప్రతి నెల కొత్త, పాత తేడా లేకుండా బిల్లులు వేస్తున్నారు. గతంలో వాడుకున్న విద్యుత్‌కు రకరకాల పేరుతో కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారు. ప్రస్తుత ఛార్జీలు భారీగానే పెరిగిపోయాయి. ఫిబ్రవరి నెలలో ఒక ఇంటికి కేవలం 8 యూనిట్లు కరెంట్ వినియోగించారు. రూ 803 బిల్లు చేతిలో పెట్టారు. కొత్తగా కేవలం 274 యూనిట్లు వినియోగిస్తే రూ 1620 బిల్లు చేతిలో పెట్టారు. ఇందుకు రకరకాల టాక్సీలు పెంచినట్లు తెలుస్తోంది. మరోకరికి 3 యూనిట్లు కరెంట్ వినియోగిస్తే రూ 800 బిల్లు వచ్చింది. ప్రతిపక్షంలో ఒకమాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట.. ఇది పరిస్థితి. జగన్ ప్రభుత్వం భారీగా కరెంట్ ఛార్జీలు పెంచుతుందని, అప్పుడు చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ గగ్గోలు పెట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం జిల్లా ప్రజలకు కరెంట్ బిల్లులు షాక్ ఇచ్చింది. ట్రూఅప్ ఛార్జీలు వడ్డించింది. డిసెంబర్ నుంచి ప్రతి నెల భారీగా ట్రూ అప్‌ఛార్జీలు వడ్డిస్తోంది. ఈ బాదుడు 2026 వరకు కొనసాగుతుందని తెలుస్తోంది. ఒకటో తేదీ కరెంట్ బిల్లులు చూసిన జనం గగ్గోలు పెడు తున్నారు. ప్రతి నెలా జిల్లా వ్యాప్తితంగా రూ.253 కోట్లు కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం సుమారు రూ 11 నుండి 13 కోట్లు అధనపూగా భారం వేసినట్లు తెలుస్తోంది.

- ◆ట్రూ ఆప్ ఛార్జీల పేర బాదుడు
- ◆8 యూనిట్లుకు రూ 803 ఛార్జీ
- ◆గగ్గోలు పెడుతోన్న జనం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అసలు కరెంట్ బిల్లులు పెంచలేదని చెబుతోంది. ఒకవైపు ట్రూ అప్ ఛార్జీలు పెంచొద్దని, ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని మాటలు చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు దానికి భిన్నంగా అమలు చేస్తోంది. 2022 -23కు సంబంధించిన వివిధ రకాల విద్యుత్ బిల్లులు పెంచింది. జనవరి నుంచి సర్దు బాటు ఛార్జీల పేరుతో 2023-24కు సంబంధించిన భారీగా జనంపై భారాలు మోపుతోంది. ఇప్పటికే ప్రజలు నిత్యవసర వస్తువులు, ఇతర ధరలు పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో కరెంట్ బిల్లులు పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఎవరైనా మాకు భారాలు తప్పవంటున్నారు. నెల్లూరు నగరంలోని ఒక ప్రాంతంలో భారీగా ఉన్న ఇంటిలో కేవలం ఒక్క యూనిట్ కరెంట్ వాడారు. జనవరిలో బిల్లు రూ 401 వచ్చింది. ఫిబ్రవరి నెలకు 8 యూనిట్లు వినియోగిస్తే అక్షరాల రూ 804 బిల్లు వసూళ్లు చేస్తున్నారు. అసలు కరెంట్ వాడని ఇంటికి ఇంత బిల్లురావడంతో ఆందోళన వ్యక్తం చేశారు.ఏం జరిగిందోనని విచారిస్తే అసలు విషయం బయటపడింది. ఇటీవల కాలంలో ఇప్పటి వరకు వినియోగించని విద్యుత్‌కు రకరకాల ఛార్జీలు కలిపి బిల్లు చేతిలో పెట్టారు. ఎనర్జీఛార్జీలు రూ 13.30, ఫిక్సిడ్ ఛార్జీలు రూ 10, కస్టమర్ ఛార్జీ రూ 25, ఎఫ్‌పిపిసిఎ (2022-04) రూ 256, ట్రూఆఫ్ ఛార్జీలు రూ 93.34 మొత్తం కలిపి రూ 401 బిల్లు చేతిలో పెట్టారు. ఫిబ్రవరిలో కేవలం 8 యూనిట్లు కరెంట్ వినియోగించారు. ఇప్పుడు మినిమం ఎనర్జీ రూ 15.20, ఫిక్సిడ్ ఛార్జీ రూ 10, కస్టమర్ ఛార్జీ 25, ఎఫ్‌పిపిసిఎ 2022 రూ 351, ఎఫ్‌పిపిసిఎ 2023 రూ 279, ఛార్జీస్ 25, ట్రూ ఆఫ్ ఛార్జీ రూ 93.34, మొత్తం రూ 803 చేతిలో పెట్టారు. అసలు వినియోగించని ఇంటికి మూడు నెలల నుండి విద్యుత్ అధికారులు బిల్లులు వడ్డిస్తున్నారు. జనం గగ్గోలు పెడుతున్నారు. ఇది పాత కాలంలో వాడిన దానికి సర్దుబాటు ఛార్జీలను చెబుతున్నారు. కొత్తగా వినియోగిస్తున్న వారిని వదలడం లేదు. భక్కవత్సలనగర్‌లో ఓ ఇంటి యజమాని 274



యూనిట్లు వినియోగించారు. దీనికి ఏకంగా రూ 1620 బిల్లు చేతిలో పెట్టారు. ఇందులో యావరేజ్ చార్జీ రూ 220, మినిమం చార్జ్ రూ 1445, ఫిక్సిడ్ చార్జీ రూ 30, కస్టమర్ చార్జీ రూ 55, ఎలక్రిసిటీ డ్యూటీ రూ 16, ఎఫ్‌పిపిసిఎ 2025 రూ 73 ఇలా వడ్డిస్తున్నారు. రకరకాల పేరుతో వినియోగదారులపై విచ్చల విడిగా విధ్యుత్ బిల్లులు పడుతున్నాయి..

ప్రతి నెలా రూ 253 కోట్లు వసూలు

విద్యుత్ బిల్లులు భారీగా పెరిగాయి. ట్రూఆఫ్ చార్జీలతో పాటు వివిధ రకాల పేరుతో వడ్డించారు. జిల్లా వ్యాపితంగా 12,80,690 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో వ్యవసాయ 1.99.989 ఉండగా, గృహ కనెక్షన్లు 9.36.082 ఉండగా, కమర్షియల్ 1.06,718 ఉన్నాయి. క్యాటగిరి -3 క్రింద అంటే రైసు మిల్లులు, ఇతర సంస్థలు 4148 కనెక్షన్లు ఉండగా, ప్రభుత్వ వీధి దీపాలు, నీరు కనెక్షన్లు 26,318 వరకు ఉన్నాయి. జిల్లా వ్యాపితంగా ప్రతి రూ 253 కోట్ల విధ్యుత్ బిల్లుల రూపంలో ఆ శాఖలు వస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రూ 42.82 కోట్లు, ప్రయివేటు సంస్థల నుంచి రూ 210.87 కోట్లు నగదు వస్తోంది. కచ్చితంగా రూ 240 కోట్లు నగదు చెల్లిస్తున్నారు. ఇందులో ప్రయివేటు సంస్థల నుంచి రూ 212 కోట్లు, ప్రభుత్వం నుంచి రూ 27.69 కోట్లు వస్తోంది. ప్రస్తుతం పెరిగిన ఛార్జీలతో ప్రతి నెల రూ 11 కోట్లు అదనపు భారం పడుతోంది. అంటే ఏడాదికి రూ 132 కోట్లు అదనపు భారం పడనుంది. కరెంట్ భారాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

నెల్లూరు :గ్రామీణ ప్రాంతాల్లో సిపిఎండబ్ల్యూఏ సేవలు అభినందనీయమని నెల్లూరు పార్లమెట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. ఆదివారం నగరంలోని అభిరామ్ హోటల్లో కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 8 వ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.డాక్టర్ సిరాజ్, భాను కిరణ్, చాన్ బాషా, ఖాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

జాబితాలో లోపాలను సరిదిద్దాలి

నెల్లూరు :ఉపాధ్యాయ సీనియార్టి జాబితాలోని లోపాలను జిల్లా విద్యాశాఖ అధికారులు సరిచేయాలని పూలే టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం శ్రీనివాసులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిలి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. టిచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డేటాతో సినియారిటీ లిస్ట్ తయారు చేయడంతో టీచర్లలో ఆందోళన రేకెత్తుతున్నదన్నారు. సర్వీస్ లో చేరిన తేది, పుట్టిన తేదిలను ఆధారంగా సీనియారిటి జాబితాలు తయా రవడంతో టీచర్లు ఆందోళనకు గురవుతున్నారన్నారు.

'బీద'కు దక్కిన ఎంఎల్‌సి

నేడు నామినేషన్ దాఖలు - టిడిపిలో సంబరాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, నెల్లూరు జిల్లా టిడిపికి కీలకమైన వ్యక్తి. బీద రవిచంద్ర యాదవ్‌కు ఎంఎల్‌సి పదవి దక్కింది. ఆపార్టీ అధినేత చంద్రబాబునాయుడు విధేయతకు పట్టం కట్టారు. ఆదివారం రాత్రి ఆయన పేరును ఖరారు చేశారు. సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. నెల్లూరు నుంచి పెద్ద ఎత్తున ఆయన అనుచరులు విజయవాడ బయలుదేరి వెళ తున్నారు. రాష్ట్రంలో ఐదు స్థానాలకు ఎంఎల్‌సి ఎన్నికలు జరగ నున్నాయి. మూడు టిడిపికి అవకాశం వచ్చింది. అందులో బీద రవిచంద్రకు ఎంఎల్‌సి పదవి దక్కింది. పార్టీలో సుదీర్ఘ కాలం నుంచి పనిచేసిన ఆయనకు పార్టీ సముచిత స్థానం ఇవ్వడం పట్ల ఆ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసం వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. బీద రవిచంద్ర కావలి నియోకవర్గం అల్లూరు మండలం ఇస్కపల్లి లోజన్మించారు. అక్కడే విద్యాబాస్యం చేశారు. టిడిపి జిల్లా అద్యక్షులుగా, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులుగా, ఎంఎల్‌సిగా పనిచేశారు. ప్రస్తుతం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. తొలి నుంచి టిడిపిలోనే కొనసాగుతూ పార్టీకి విధేయుడుగా పనిచేశారు.


ముఖ్యమంత్రి చంద్రబాబుతో బీద రవిచంద్ర

అభివృద్ధి పథంలో రాష్ట్రం : వేమిరెడ్డి

ప్రజాశక్తి -గుడ్లూరు :కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం పురోగతిలో నడుస్తుందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గుడ్లూరు జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపి ఆదివారం ప్రసంగించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కూటమి ప్రభుత్వం మోడీ సహకారంతో లక్ష్యాలను నెరవేరుస్తుందన్నారు. ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం కందుకూరు నియోజక వర్గానికి చెందిన కార్యకర్తలని కలవాలనే ఉద్దేశంతో ఆత్మీయ సదస్సు ఏర్పాటు చేయటం పట్ల ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావును అభినందించారు కందుకూరు నియోజక వర్గం వెనుకబడిన ప్రాంతం అయినందున అభివద్ధి చేయడానికి తన వంతు కషి చేస్తామన్నారురామాయపట్నం ఓడరేవు పరిధిలో పరిశ్రమలు స్థాపించి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు మరింత ఆధునికరించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి వి పి ఆర్ ట్రస్టు పేరుతో వాటర్ ప్లాంటేషన్లు ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా చేస్తామన్నారు విపిఆర్ ట్రస్ట్ పేరుతో తిరుపతి తిరుమలలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ వైద్యశాలలో ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకుని క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడానికి ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసి కందుకూరు నియోజకవర్గానికి వెలుగొండ నీరు సరఫరా చేయాలని కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివ్య శివరాం ఎంపీ దష్టికి తీసుకు వచ్చారు.కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని జిల్లా టిడిపి అధ్యక్షులు అజీజ్ కోరారు.కందుకూరు నియోజ కవర్గం అభివద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే గుంటూరు నాగేశ్వరావు తెలిపారు. గుడ్లూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జెనిగిర్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వముఖ్య నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి, అబ్ధుల్ అజీజ్, ఇంటూరి

పిపిపి మోడల్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి

ప్రభుత్వానికి 'ప్రజారోగ్య వేదిక' సూచన

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలకు పిపిపి నమూనాను అమలు చేయాలని ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజా ఆరోగ్య వేదిక సంస్థ తీవ్ర ఆందోళన వ్యతిరేకతను వ్యక్తం చేస్తుంది. ఆరోగ్య సంరక్షణలో ముఖ్యమైన వైద్య విద్యను పిపిపి నమూనా ద్వారా ప్రయివేటు సంస్థలకు అప్పగించడం వల్ల ఆంధ్రప్రదేశ్ పౌరులకు ఆరోగ్య లభ్యత, వైద్య ఖర్చులను భరించగలిగే సామర్థ్యం ప్రాథమిక హక్కు గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతున్న నేపథ్యంలో ఆ ఆలోచనపై పునఃపరిశీలించాలని కోరుతూ ప్రజారోగ్యవేదిక రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆదివారం పత్రికలకు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు ఎంపి రమణయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావులు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ సమానమైన వైద్యం అందించాలని వైద్య సేవల వాణిజ్యీకరణను నిరోధించలంటే ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ నియంత్రణలోనే ఉండాలని ఈ వేదిక నొక్కిచెబుతుందన్నారు.గతంలో ప్రభుత్వం ప్రారంభించిన 17 వైద్య కళాశాలల్లో 10 కళాశాలలను పిపిపి మోడల్‌లోకి మార్చడం, ఆ చట్రం కింద కొత్త కళాశాలలను స్థాపించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు. పిపిపి మోడల్ ప్రజారోగ్యం కంటే కార్పొరేట్ లాభాలకు ప్రాధాన్యత ఇచ్చే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దష్ట్యా ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని మిమ్మల్ని కోరుతున్నాము. మన రాష్ట్ర శ్రేయస్సు కోసం వైద్య విద్యతో పాటు బలమైన ప్రజా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ అవసరమని ప్రజారోగ్యవేదిక విశ్వసిస్తుందన్నారు.

పత్తి రవీంద్రబాబు మృతి

పలువరు సంతాపం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :ఆనం కుటుంబానికి అత్యంత ఆత్మీయుడైన ప్రముఖ వ్యాపార వేత్త, సీనియర్ రాజకీయ నేతగా, శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గా , కొచ్చిన్, గోవా పోర్టు ట్రస్ట్ మాజీ సభ్యులు గా అందరికీ సుపరిచితులు అయిన ఆర్య వైశ్య ప్రముఖులు పత్తి రవీంద్రబాబు అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన జ్వరంతో బాడపడుతూ ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, పనబాక కృష్ణయ్య సంతాపం తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు కెవిఆర్ పెట్రోల్ బంకు నుంచి అంతిమయాత్ర ప్రారంభమౌతుందని ఆయన కుమారుడు పత్తి సీతారాంబాబు తెలిపారు.

పత్తి రవీంద్రబాబు (ఫైల్)

కొనసాగుతున్న ప్రజా చైతన్య యాత్రలు

సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం జిల్లా నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాచైతన్య యాత్రలు కొనసాగుతున్నాయి. ఆదివారం రెండవ రోజు ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమం నగరం 54వ డివిజన్,జనార్ధన్ రెడ్డి కాలనీ, లక్ష్మీపార్వతి నగర్ ప్రాంతాల్లో సిపిఎం శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ , నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్ స్థానిక శాఖ కార్యదర్శులు ఇంటింటికి తిరుగుతూ ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు సిపిఎం నాయకులతో మాట్లాడుతూ జనార్ధన్ రెడ్డి కాలనీ ఏర్పడి 32 సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఇంతవరకు ఈ ప్రాంతంలో నివసించే వారికి ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్నా నది ఒడ్డునే ఉన్నప్పటికీ కుళాయిల్లో కలుషితమైన నీరు రావడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు కనీసం ఈ నీళ్లు స్నానం చేసేందుకు కూడా ఉపయోగపడే పరిస్థితిలో లేవు కావున కలుషిత నీటిని అరికట్టి త్రాగేందుకు గుక్కెడు మంచినీళ్ళు ఇవ్వాలని ప్రజలు కోరారు. 53, 54 డివిజన్ల పరిధిలో వెంకటేశ్వరపురం సెంటర్ నందు ఉన్న ప్రభుత్వ బ్యాంకును తీసి స్టాన్ హౌస్ పేట జలకన్య బొమ్మ దగ్గర పెట్టిన దాని కారణంగా వెంకటేశ్వరపురం ప్రజలు రాకపోకలు సాగించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రాంతంలో ప్రభుత్వ బ్యాంకు ను ఏర్పాటు చేయాలని కోరారు .సిపిఎం నగర కమిటీ సభ్యులు జాఫర్, 53వ డివిజన్ శాఖ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు నాయకులు ఉడతా ప్రసాద్, షేక్ బాబు,సమీవుల్లా, ఎన్ సురేష్ , పి.కష్ణ, అల్లా బక్షు, ఖాదర్ ఖాన్,ఫజలు, భయపరెడ్డి పాల్గొన్నారు

ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలో..

సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా ఆదివారం11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్లో ప్రజా చైతన్య యాత్రల కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ నిర్వహించారు. తొలుతగా ఎన్టీఆర్ నగర్ మూడు జెండాల సెంటర్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ,నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య మాట్లాడారు.నగర నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ ప్రాంతంలో ఎన్టీఆర్ నగర్, రాయపు పాలెం, పల్లెపాలెం మొదలగు ప్రాంతాలలో నేటికీ ఇళ్లకు ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పట్టాలు లేకపోవడం పాలకుల నిర్లక్ష్య పనితీరుకు నిదర్శనమని అన్నారు. నెల్లూరు నగరంలో పేదలు, సామాన్య మధ్యతరగతి ప్రజల నివసించే మెజారిటీ ప్రాంతాలలో ఇదే పరిస్థితి నెలకొని ఉందన్నారు. సామాన్య మధ్యతరగతి బలహీన వర్గాల ప్రజల పట్ల పాలకుల వివక్ష మరియు నిర్లక్ష్య ధోరణికి ఇది ప్రత్యక్ష నిదర్శనమన్నారు. రేషన్ కార్డులు పింఛన్లు ఇళ్ల స్థలాలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

11వ డివిజన్‌లో..

తక్షణమే ప్రజా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శులు గోతం మురళి, ఆదిలక్ష్మి మట్టిపాటి శ్రీనివాసులు,ఎం అశోక్, స్థానిక నాయకులు టి. నారాయణ,మల్లికార్జున, బాబు, శ్రీనివాసులు,కొండయ్య, కత్తి చిన్న తదితరులు పాల్గొన్నారు.

17వ డివిజన్ పరిధిలో : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 17వ డివిజన్ పరిధిలోని చిట్టి రమణారెడ్డి కాలనీ, ఝూన్సీ నగర్ కాలనీ ఏరియాలో సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదా ల వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ప్రజాచైతన్య యాత్రలో భాగంగా ప్రజలు అనేక సమస్యలు దష్టికి తీసుకువచ్చారన్నారు. ముఖ్యంగా ఇళ్ల పట్టాలు ఇళ్ల స్థలాలు కొత్తగా ఏర్పాటు చేసిన జగన్ కాలనీ అంటే ఝూన్సీ నగర్ కాలనీలో ప్రజలకు అవసరమైన ఏ ఒక్క పని కూడా చేయకుండా పాములతో విష జంతువులతో కాపురం చేసే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమస్యలపై స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రూరల్ కమిటీ సభ్యుడు కె సతీష్, ఎస్‌డి రఫీ, శాఖ కార్యదర్శి ఎస్‌కె నజీర్, పెంచలయ్య ,ప్రసాదు భూపతి, రవి, నాగార్జున, మధు ఉన్నారు.

17వ డివిజన్‌లో..

12న 'యువత పోరు'..!

వైసిపి నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :ఈనెల 12న విద్యార్థుల సమస్యపై యువత పోరు యాత్ర కార్యక్రమం నిర్వహించడం మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు, మార్చి 12న ఉదయం 10 గంటలకు నెల్లూరు విఆర్సీ కూడలి వద్ద, అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించి, ర్యాలీగా తరలి వెళ్లి, 5 త్రైమాసికాలుగా ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.4,600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000/-లు భతి ఇవ్వాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకొని, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్లపై జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పిస్తామన్నారు. యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మేరిగ మురళీధర్, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , మాజీ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి మాజీ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు అశ్రీత్ రెడ్డి, తదితరులతో కలిసి యువత పోరు పోస్టర్ ను విడుదల చేశారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

105 పనులకు శంకుస్థాపన

60 రోజుల్లో పనులు పూర్తి చేస్తాం -ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎమ్.ఎల్.ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తలపెట్టిన ఒకేరోజు 105 అభివద్ధి పనులకు శంఖుస్థాపనల కార్యక్రమాలను ఆదివారం అత్యంత ఘనంగా వేలాదిమంది ప్రజల సమక్షంలో కోలాహలంగా ప్రారంబించారు. స్థానికంగా ఎక్కడికక్కడ స్థానిక ప్రజలే అతిథిలుగా, స్థానిక ప్రజలచేత శంఖుస్థాపనలు చేయించారు. నియోజవర్గంలోని పలు ప్రాంతాలలో రూరల్ ఎమ్.ఎల్.ఏ. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మరికొన్ని ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మరికొన్ని ప్రాంతాలలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, మరికొన్ని ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జులు, ముఖ్యనేతలు దగ్గరుండి కార్యక్రమాన్నిపర్యవేక్షించారు. ఒక్కరోజే 105 శంఖుస్థాపనలు ప్రజలచేత చేయించామని, రాబోయే వారం రోజుల్లో మరో 198 చోట్ల అభివద్ధి పనుల శంఖుస్థాపనలు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరగబోతున్నాయని, వీటన్నింటిని 60 రోజుల్లో పూర్తిచేసి, మే 20వ తేది ప్రజలకు అంకితం చేస్తామని ఎంఎల్ఏ తెలిపారు. 303 అభివద్ధిపనులకు అయ్యే ఖర్చు దాదాపు 40 కోట్ల రూపాయలని, టిడిపి కూటమి అధికారంలోకి వచ్చినతరువాత చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ 8 నెలల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పూర్తిచేసిన, ప్రస్తుతం జరుగుచున్న మరియు నేడు ప్రారంభం కాబోతున్న అన్ని అభివద్ధి పనులు కలిపి 191కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని, ఇందులో 75 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గ బైపాస్ రోడ్డులో 2 ఫ్లైఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు.

శంకుస్థాపన చేస్తున్న స్థానిక మహిళలు

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిపాలెం పంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి - సుబ్బారావు పేర్కొన్నారు. గ్రామంలో గత కొన్ని రోజులుగా పలు సమస్యల పరిష్కారానికి ప్రణాళికా బద్ధంగా పనిచేస్తున్నామన్నారు .పంచాయతీలోని సమస్యలను ఒక్కొక్కటిగా ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలోనే గ్రామంలో అక్కడక్కడ కొన్ని వీధిలైట్లు పాడవగా కొత్త లైట్లు తెచ్చి స్తంభాలకు బిగించి గ్రామంలో వెలుగులు నింపుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని సైడు కాలువలలో అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించి మురుగునీరు నిలవకుండా చేస్తున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను మండల స్థాయి అధికారుల సహకారంతో పూర్తిస్థాయిలో పరిష్కరించనున్నట్లు సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి - సుబ్బారావు వివరించారు.

పోలినేనిపాలెంలో వీధిలైట్లను దగ్గరుండి పునరుద్ధరిస్తున్న సర్పంచ్ అమరేశ్వరి

27 మందికి సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

పేదల సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని 27 మంది పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంత్రి ఆనం పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ పేదలకు ఎటువంటి కష్టం రాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమాన్ని అందిస్తుందన్నారు., గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులను చెల్లిస్తూనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రయాణిస్తుందన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను నాలుగు వేలకు పెంచడం, మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘ నిధులను పంచాయతీలకు అందించకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన దశ నుండి 15వ ఆర్థిక సంఘ నిధులను నేరుగా పంచాయతీలకు పంపినటువంటి గొప్ప ప్రభుత్వం తమదన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం కింద బడికెళ్లే ప్రతి బిడ్డకు 15వేల చొప్పున కుటుంబంలోని అందరు బిడ్డలకు అందిస్తామన్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. రైతాంగానికి అన్నదాత సుఖీభవ పేరుతో 20 వేల రూపాయలను మూడు విడతలుగా అందిస్తామన్నారు. అప్పులకుప్పగా మారిన రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిన పెడుతూ, ఒక్కొక్క హామీని క్రమంగా నెరవేరుస్తున్నామన్నారు. ప్రధానమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రుల సహాయ సహకారాలతో పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు. అలాగే త్వరలోనే రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు మొదలై రాజధాని పరిసర ప్రాంతాలు కళకళలాడే రోజులు వస్తున్నాయన్నారు. అదేవిధంగా శాసనసభకు గౌరవమివ్వని, ప్రజాతీర్పుకు తిలోదకాలిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు పాతర వేసిన ప్రతిపక్షంను ప్రజలు శాశ్వతంగా బహిష్కరిస్తారన్నారు. శాసనసభకు హాజరుకాకుండా పత్రికా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూ, శాసనసభ ద్వారా సమాధానం చెప్పమని కోరడం విడ్డూరమన్నారు. ఇది ప్రజల తీర్పును అవహేళన చేయడమేనన్నారు. ఈ విధమైన వింత పోకడలను, అప్రజాస్వామ్య విధానాలను విడనాడాలని ప్రతిపక్షానికి సూచించారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి ఆనం

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యుటిఎఫ్ జిల్లా కార్యాల యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా సదస్సుకు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు పి. సుభాషిని అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి ఎస్-ఎస్ నాగమణి సదస్సును ఉద్దేశించి మాట్లాషెవనెఱ. మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి చెందినప్పుడే దేశం అభివద్ధి చెందుతుందని తెలిపారు. ఇంటికి వెలుగు ఇల్లాలు అన్నట్లుగా ఒక స్త్రీ విద్యావంతురాలయితే కుటుంబం మొత్తం అభివద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. ఎంతోమంది మహిళలు సమాజభివద్ధి కొరకు నిరంతరం కషి చేశారని, మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే లింగ వివక్షత ఉండదని తెలిపారు. కుటుంబ పోషణతోపాటు సామాజిక స్పహను కూడా కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బి. శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రమాదేవి, ఐదువ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మస్తాన్ బి,ఎల్ఐసి నాయకురాలు జగదీశ్వరి , అంగనవాడి జిల్లా అధ్యక్షులు సుజాతమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు విజయలక్ష్మి,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి. శేషులు, జి.వి. చలపతి శర్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ . నెల్లూరు ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగమణి

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పేదల సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని 27 మంది పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఎటువంటి కష్టం రాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమాన్ని అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవర్గ వివిధ స్థాయిల నాయకులు అనేకమంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నెల్లూరులోని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని 8మంది లబ్ధిదారులకు రూ.14,5,785 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యంగా పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు అరికట్ల జనార్ధన్‌నాయుడు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్‌టిలో చేర్చాలని వినతి

ప్రజాశక్తి-దుత్తలూరు : రాష్ట్రంలో ఉన్న వాల్మీకులందరినీ ఎస్‌టి జాబితాలో చేర్చాలంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉదయగిరి నియోజకవర్గ వాల్మీకి సాధికారిక కన్వీనర్ చల్లా ప్రసాద్ వాల్మీకి విన్నవించుకున్నారు. ఆదివారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వాల్మీకి తెగలు తమ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబు నాయుడుకు విన్నవించుకున్నారు. కోస్తా రాయలసీమలో ఉన్న వాల్మీకి బోయలను బీసీలుగా పరిగణించడం వల్ల అనేక సమస్యలు నెలకొంటున్నాయని, వారి అభివృద్ధి కుంటుపడిందని కావున వాల్మీకి బోయలను ఎస్‌టిలుగా పరిగణించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా వాల్మీకి బోయలను ఎస్‌టిలుగా మార్చాలని ఉద్యమాలు చేసిన ఫలితం లేదని, నేటి కూటమి ప్రభుత్వమైన స్పందించి తమను ఎస్‌టి జాబితాలో చేర్చాలని కోరారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట : కొండ బిట్రగుంట బిలకూట క్షేత్ర ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం గిరి ప్రదక్షిణతో ప్రారంభమయ్యాయి. ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దంపతులు, ఆర్‌డిఒ వంశీకృష్ణ దంపతులు, మాజీ ఎంపిపి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, కావలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ అలహరి సుధాకర్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. భక్తులందరూ ఆలయ కమిటీ వారికి సహకరించి ఎలాంటి అసౌకర్య కార్యక్రమాలు పాల్గొనకుండా బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వంశీకృష్ణ, ఇఒ రాధాకృష్ణ, టిడిపి నేతలు సురేష్ బాబు, కావలి టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, బోగోలు అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, సీనియర్ నాయకులు పొట్లూరి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, నాయకులు దావ విజయ్ యాదవ్, తిరువీధి ప్రసాద్, చిలకపాటి శ్రీనివాసులు, జలిగాల్ల మనోహర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఆసోసియేటెడ్ ట్రస్ట్ కైలాసపురి కడ్తాల్ పిరమిడ్ హైదరాబాద్ శ్రీ జెజె నారాయణ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడి పిరమిడ్ ధ్యాన మందిరంలో ధ్యాన విశిష్టత గురించి వివరించారు. తాను ధ్యానం మొదలుపెట్టిన తర్వాత సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానన్నారు. ప్రతిఒక్కరూ ధ్యానం చేయాలన్నారు. శాకాహారం మాత్రమే తీసుకోవాలని తెలిపారు. రాబోవు రోజుల్లో భూ మండలమంతా శాకాహారం మయమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు ధ్యానులు పాల్గొన్నారు.

సుధీర్ నాయుడు నియామకం

ప్రజాశక్తి-కావలి : కావలికి చెందిన దామిశెట్టి సుధీర్ నాయుడుకు వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్టు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా గతంలో దామిశెట్టి సుధీర్ నాయుడు వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్‌గా, జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్‌గా పనిచేశారు. దశాబ్దాలుగా రాజకీయాలలో ఉన్న కుటుంబంగా కావలి నియోజకవర్గ పరిధిలో వారికి మంచి గుర్తింపు ఉంది. గతంలో వారి తాత కావలి రూరల్ మండలంలో ఎం.పి.పి. గా మరియు జడ్.పి.టి.సి.గా పని చేశారు. అదేవిధంగా వారి తండ్రి దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు కావలి మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. వారి బాబాయ్ దామిశెట్టి పుల్లయ్య చంద్రరావు కావలి రూరల్ మండలం ఎం.పి.పి. గా అదేవిధంగా మరో బాబాయ్ జిల్లా డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ నేపథ్యంలో సుధీర్ నాయుడుకు కీలక బాధ్యతలు అప్పగించడంతో పార్టీకి ఉపయోగపడుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

గృహ నిర్మాణాల కోసం దరఖాస్తులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని 24 పంచాయతీల పరిధిలోని గ్రామాల వారు ఇటీవల 1034మంది లబ్ధిదారులు పిఎంఎవై 2.0 పథకం కింద పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారని హౌసింగ్ ఎఇ సయ్యద్ షీరాన్ తెలిపారు. ఈ పథకంలో ఎవరైతే అర్హత కలిగిన లబ్ధిదారులు ఉన్నారో వాళ్ళు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వారు అయితే కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పొజిషన్ పత్రం, ఓసి వారైతే ఆదాయ ధ్రువీకరణ పత్రం, పొజిషన్ పత్రం మండల కేంద్రంలోని హౌసింగ్ ఆఫీస్‌లో సోమవారం మధ్యాహ్నం లోపు అందించవలసిందిగా తెలియజేశారు. దరఖాస్తుదారులు ఇన్‌కమ్ సర్టిఫికెట్, పొజిషన్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్ ఇచ్చిన వారి పేర్లను పంపుతామని ఎఇ తెలియజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నాయక్ రవూఫ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షలు

ప్రజాశక్తి-సంగం : స్థానిక జెడ్‌పి హైస్కూల్లో ఎపి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆ శాఖ నాయకులు విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు చక్రపాణి, పెళ్లూరు హెడ్ మాస్టర్ పాల్గొని ఈ ప్రతిభ పాటవ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా సేవా కార్యక్రమాలు సైతం ఉపాధ్యాయ సంఘం చేస్తుందన్నారు. కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆపస్ నాయకులు, హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ 13వ వార్డు శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత సమేత శ్రీ కోదండ రామస్వామి వారి ద్వితీయ వార్షికోత్సవానికి శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసే భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరారు. ఆ మేరకు ట్రస్టు సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసిన కంచి పరమేశ్వర రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

రాజశేఖర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో ఉమ్మడి కూటమి తరుపున పోటీ చేసిన కాపు ముద్దుబిడ్డ పేరా బత్తుల రాజశేఖర్ 77,461 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ కాపు, తెలగ, బలిజ, ఒంటరి ఉపాధ్యాయ సంక్షేమ సంఘం నాయకులు తమ అభినందనలు తెలిపారు. తరుపున కావలి నియోజకవర్గం (ఎపి కట్సా) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ గుడకూ శివయ్య, కావలి నియోజకవర్గ అధ్యక్షులు వరిగొండ సుధాకర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి అల్లారి రామారావు, సహ కార్యదర్శి శేఖర్, జి. కళ్యాణి, జిల్లా ఎపి కట్సా అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి అమీరిశెట్టి హజరత్తయ్య, కోశాధికారి అనిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం సుబ్బారావు, ఇతర కార్యవర్గ సభ్యులు ఈనాటి సమావేశంలో పేరాబత్తుల రాజశేఖర్‌కు అభినందనలు తెలియజేశారు.

నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై కఠినచర్యలు

నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్లాస్టిక్ వస్తువులను ఎక్కువగా వినియోగించడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతను పెంపొందించేందుకు కార్పొరేషన్ శానిటైజేషన్ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తుంటారని తెలిపారు. అదే సమయంలో ఈ ప్రమాదాన్ని ప్రజలు గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ఆయన మాటల్లోనే..

ప్రశ్న. ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగం వల్ల పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుంది. ముఖ్యంగా క్యారీ బ్యాగులు వినియోగం, డిస్పోజబుల్ గ్లాసులు, వాటర్‌బాటిల్స్ వంటి వాటిని ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. దానివల్ల పర్యావరణం దెబ్బతింటుంది ఈ నేపథ్యంలో వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. 30యేళ్ల క్రితం ప్రజలు గుడ్డ సంచులు వినియోగించే వారు. ప్రస్తుతం రోజువారీ జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగం ప్రధాన భూమికను పోషిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో మనిషి రక్తంలో సైతం మైక్రో పరిధిలో ప్లాస్టిక్ ఉన్నట్లు గుర్తించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ప్రమాధాన్ని, పర్యావరణం దెబ్బతింటుందన్న హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో గతంలో 50 మైక్రాన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వస్తువులను నిషేదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 120 మైక్రోన్ల కన్నా తక్కువ స్థాయి గల సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, విక్రయం తదితరాలను నిషేదిస్తున్నాం. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, వాటి స్థానంలో మరో వస్తువులను వినియోగించు కొనే విధంగా ప్రజలను చైతన్యం పరిచేందుకు వ్యూహరచన చేస్తున్నాం.

ప్రశ్న. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్య సాధనకు కార్పొరేషన్ నగరంలో ఎటువంటి కార్యక్రమాలు చేపడుతుంది.?

జవాబు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతినెలా మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాల మేరకు కాలుష్య నియంత్రణ చర్యలలో భాగంగా సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని నిషేదిస్తు నిర్ణయం తీసుకున్నాం. నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీదారులు, రిటైలర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని నిషేధించిన ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీని ఇకనుంచి కచ్చితంగా ఆపివేయాలని హెచ్చరికలు జారీ చేశాం. క్రమం తప్పకుండా ప్లాస్టిక్ ఉత్పత్తుల దుకాణాలపై దాడులు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలకు భారీ స్థాయిలో జరిమానాలు విధిస్తాం.

ప్రశ్న. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించిన ప్రజలు నిర్లక్ష్యంగా ఎక్కడికక్కడే వదిలివేయడం వల్ల (ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, క్యారీ బ్యాగులు, డిస్పోజిబుల్ గ్లాసులు) డ్రెయినేజీ కాలువల్లో ప్రవస్తున్న నీటికి అడ్డంగా పడిపోవడం వల్ల రహదారులపైకి మురుగు నీరు చేరుతుంది. దానివల్ల దోమలు నగరంలో స్వైర విహారం చేస్తున్నాయి. నివారణకు కార్పొరేషన్ ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికులు ప్రతినిత్యం ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరణ చేస్తున్నారు. ఒకటి పొడి చెత్త, మరొకటి తడి చెత్త సేకరణకు ప్రజలు వినియోగించుకుంటున్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఇల్లే కాకుండా తమ చుట్టు ఉన్నా సమాజం కూడా పరిశుభ్రంగా ఉంచుకునేందుకు జాగ్రత్తలు పాటించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలంటే ప్రభుత్వ అధికారులతోపాటు ప్రజల సహకారం అవసరం కావాలి. ఇటీవల కాలంలో 54 డివిజన్ల పరిధిలో డ్రెయినేజీ కాలువలను క్లీన్ చేశాం.

రైల్వే యూనిట్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంటలో ఖాళీగా ఉన్న రైల్వే స్థలంలో రైల్వే యూనిట్‌ను ఏర్పాటు చేయాలని మండల సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని బోగోలు సిపిఎం నాయకులు ఆదివారం తాళ్లూరు, ఎపి కండ్రిగ, చెంచులక్ష్మీపురం, ఏనుగుల బావి, కోవూరుపల్లి, కడనూతల, తెల్లగుంట, విశ్వనాథరావు పేట, బోగోలు గ్రామాల్లో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యాయని, సామాన్య మానవులు బతకలేని పరిస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయని తెలిపారు. బోగోలు మండలంలోని సుందరగిరి వారి కండ్రిక వద్ద ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ పనులను పూర్తిచేసి మండల ప్రజలకు మంచినీటిని అందించాలని తెలిపారు. కనీసం వారానికి ఒకసారి కూడా కాలువలు శుభ్రం చేయకుండా ఉండడంతో దోమల వ్యాప్తి చెందుతున్నాయని దోమలతో అనేక వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులక గురవుతున్నారని, వెంటనే పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని తెలిపారు. పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలను చెల్లించాలని, జువ్వలదిన్నెలో జరుగుతున్న ఫిషింగ్ హార్బర్ పనులను వెంటనే పూర్తి చేయాలని, నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు, ఆటోయూనియన్ నాయకులు, తదితరులున్నారు.

రామిరెడ్డి చర్యలతో విసిగిపోయా..

- మన్నెమాల సుకుమార్ రెడ్డి

ప్రజాశక్తి-కావలి : కావలి మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాపకుమార్ రెడ్డిని అవినీతి పనులు చేయవద్దని ఆపినందుకే తనపై కక్ష గట్టి, తనను దూరం పెట్టాడని మన్నెమాల సుకుమార్ రెడ్డి ఆరోపించారు. వైసిపి నుండి సస్పెండ్ అయిన సందర్భంగా తుమ్మలపెంట రోడ్డులో ఉన్న తన క్యాంపు ఆఫీస్‌లో ఆదివారం జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. తనకు నచ్చకపోతే రామిరెడ్డి తన అనుచరులపై ఎంత కక్ష సాధిస్తాడో.. అందుకు తానే గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. గతంలో ఒకసారి పార్టీ నుండి సస్పెండ్ చేసి, జిల్లాలో ఉన్న వైసిపి నాయకులు, ఎంఎల్ఎలతో బతిమిలాడి, 4 గోడల మధ్య సరి చేసుకుందామని ఒప్పించి, చివరకు సస్పెన్షన్ ఎత్తి వేశారని తెలిపారు. తనను నమ్మిన పార్టీ కేడర్‌ను ఇబ్బంది పెడుతూ, ఆయన అనుచరగణంలో ఉన్న రియల్ ఎస్టేట్ నిర్వాహకులకు నష్టం కలిగేలా ప్రస్తుత ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని తన ప్రెస్‌మీట్లతో రెచ్చగొట్టి, వారి లే అవుట్‌లలో ప్రభుత్వ భూమి 123 ఎకరాలను బయటకు తీయాలంటూ ఛాలెంజ్‌లు చేస్తే, తనతోటి రియల్టర్లతో కలిసి తాము ప్రెస్‌మీట్ పెట్టామన్నారు. రామిరెడ్డి అవినీతి భాగోతం అంతా ఆధారాలతో సహా బహిరంగ చర్చలో రుజువు చేస్తామన్నారు. ఇక రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో రాజకీయం అనేది స్వస్తి అన్నారు. కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, తాజాగా ప్రతాప్ రెడ్డితో అయినా అనుబంధం కోసమే తప్ప డబ్బు కోసం తాను ఏనాడు రాజకీయం చేయలేదన్నారు. బీద మస్తాన్ రావు కోట్ల రూపాయల ఆఫర్ తీసుకుని ఇంటి ముందు నిలబడితే తాను పార్టీ కోసం నిలబడింది నిజం కాదా.. అని ప్రశ్నించారు. రెండోసారి కూడా కష్టపడి రామిరెడ్డిని ఎంఎల్ఎ చేస్తే, తనను పక్కన పెట్టే ప్రయత్నం నిజం కాదా అన్నారు. పక్కన ఉన్న ఆ "ముగ్గురు" రామిరెడ్డిని ముంచడం ఖాయమని జోస్యం చెప్పారు. తనపై చేసిన ఆరోపణలపై కావలిలో ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమే అంటూ సుకుమార్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. కాశీలో గంగలో మునిగి, సుకుమార్ రెడ్డి అవినీతి పరుడు అని ఒక్కమాట అంటే.. తాను ప్రజాజీవితం నుంచి నిష్క్రమిస్తానన్నారు. లేదంటే నీఅవినీతిపై చంద్రబాబునాయుడుతో సిట్ విచారణ చేయించుకొని, రామిరెడ్డి నిజాయితీ పరుడివని నిరూపించు కొమ్మన్నారు. సమావేశంలో సుకుమార్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

బీద రవిచంద్రకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల కోటలో ఎం.ఎల్.సి. అభ్యర్థిగా ఎన్నికైన బీద రవిచంద్ర యాదవ్‌కు కావలి బిసి ఐక్యత భవన్ అధ్యక్ష, కార్యదర్శులు జలదంకి ప్రభాకర్, చిన్ని వరప్రసాద రావు, సభ్యులు ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరారు.

పలుచోట్ల 'ప్రజా చైతన్య యాత్రలు'

కావలిలో...

ప్రజాశక్తి-కావలి

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్రలో ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కసాయి వీధిలో జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు పది నెలలు అయినప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. పట్టణాలలో చాలామంది పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు లేని పేదలు నివసించే స్థలాలకు పట్టాలు కూడా లేవన్నారు. అర్హులైన పేదలకు పెన్షన్లు,రేషన్ కార్డులు ఇంకా ఇవ్వాల్సి ఉందన్నారు. అనేక సమస్యలతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తానున్నానని చెప్పి, అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత మాది మంచి ప్రభుత్వం అని చెబుతున్నాడు.. తప్ప సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదన్నారు. అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఛార్జీలు ఒకసారి పెంచి, అది చాలక ఇంధన సర్దుబాటు ఛార్జీలు పేరుతో మరొకసారి రెండుసార్లుగా రూ.16వేలకోట్లు పెంచి, ప్రజలపై మోయలేని భారాన్ని మోపారన్నారు. ఇది చూస్తుంటే ప్రజలపై భారాలు అదానికి లాభాలు చేకూర్చే విధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ విధానాల వలన అన్నిరంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని కోరారు. ఈ ప్రజా చైతన్య యాత్రలు పట్టణంలో పది రోజులు జరుగుతాయని, ఈ చైతన్య యాత్రల ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటలు కొనసాగిస్తామని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య సీనియర్, నాయకులు ఎస్.వెంకయ్య, పట్టణ కమిటీ సభ్యులు బి.కృష్ణయ్య, జి.మధుసూదన్ రావు, నాయకులు ఎస్‌కె.మస్తాన్, కె.జాన్, బాబురావు పాల్గొన్నారు.

దొంతాలి గ్రామంలో..

ప్రజాశక్తి-నెల్లూరు : సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్ర మండలంలోని దొంతాలి గ్రామంలో రెండవ రోజు ఆదివారం కొనసాగాయి. ఈ సందర్భంగా గ్రామంలో హరిజనవాడలోకి వచ్చే సిమెంట్ రోడ్డు, హరిజనవాడలోని రైతులకు సంబంధించిన భూ సమస్య, పొదలకూరు రోడ్డు నుంచి గ్రామంలోకి వచ్చే తారు రోడ్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పి.జనార్ధన్ మాట్లాడుతూ సిమెంట్ రోడ్డు కిరువైపుల వెడల్పు చేసి గ్రావెల్ తోలాలని, రైతులకు సంబంధించిన సమస్యలను నెల్లూరు రూరల్ ఆర్ఐ పరిశీలించి న్యాయం చేయాలని, తారు రోడ్డును వెంటనే పూర్తి చేసి రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు అట్లా అనిల్, జానా లక్ష్మీప్రసాద్, శ్రీపతి వెంకయ్య, గుడి రవీంద్ర, గుంటి నాగరాజు, శ్రీపతి దయాకర్, పసల వెంకటరమణయ్య, శ్రీపతి వెంకట శేషయ్య, కోటపూడి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

పీటర్ కెనాల్ పూడిక తీయాలి

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు నియోజకవర్గ కేంద్రంలో అస్తవ్యస్తంగా మురికి కూపంగా ఉన్న పీటర్ కెనాల్‌ను పూడిక తీసి డ్రెయినేజీగా మార్చాలని సిపిఎం కోవూరు మండల కమిటీ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుపోవడానికి 2వ రోజున రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా సమస్యల సాధన కోసం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కోవూరు సిపిఎం మండల కమిటీ కోవూరు బజారు సెంటర్ చేపల మార్కెట్ వద్ద ఉన్న పీటర్ కెనాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లాకమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ పీటర్ కెనాల్ అపరశుభ్రంగా ఇళ్ల మధ్య ఉండడంవల్ల నివాసాలు ఏర్పాటుచేసుకొన్న కాల్వ పొడవున ఉన్న కుటుంబాల ప్రజలు చిన్నపిల్లలు అనేక అంటు రోగాలు తోటి నిరంతరం విష జ్వరాలు వస్తున్నాయన్నారు. అయితే కోవూరు చెరువు నుండి గతంలో పంటకాలువగా పారుదలు లేని పీటర్ కెనాల్ కింద ఉన్న భూములన్నీ రియల్ ఎస్టేట్‌గా మారిపోవడంతో సాగునీరు అవసరం లేకుండా పోయిందని, ఇప్పుడు మురికి కూపంగా దుర్వాసనలను వెదజల్లుతుందన్నారు. దీర్ఘకాలిక శ్వాస కోస జబ్బులు అంటురోగాలు వస్తున్నాయని సుమారుగా 2వేల కుటుంబాలు పైగా హాస్పిటల్‌కు వేల రూపాయల ఖర్చుతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాంట్‌ను మంజూరు చేయించి కాలవను డ్రెయినేజీగా మార్చే దానికి కృషి చేయాలని సిపిఎం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గండవరపు బుజ్జయ్య, మారుబోయిన సుబ్బారావు, షేక్ అప్రోజ్, తిరువీధి రమేష్, సర్దార్ అహ్మద్, నుకలపాటి మోహన్, ఊటుకురు రమణయ్య, కాలేష, ఈగ హరి, షేక్ ఎస్దానిబాషా, వెలుగు విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నేర పరిశీలనలో సిసి కెమెరాలు కీలకపాత్ర

ప్రజాశక్తి కోవూరు

నేర పరిశీలనలో సిసి కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లాలో ఐదువేల సిసి కెమెరాలు ప్రస్తుతం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి శ్రీకాంత్ పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ మైనింగ్ ఇన్ఫ్రా సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా సామాజిక భద్రతకు అవసరమైన మూడు వాహనాలు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకమని తెలిపారు. కోవూరులోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక రక్షణ బాధ్యత నిర్వహించే పోలీసులకు అత్యధిక సాంకేతిక మద్దతు లభిస్తే వారు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలు పడుతుందన్నారు. నేర పరిశీలనలో సిసి కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీస్ శాఖ డిజి సిసి కెమెరాలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. వారి ఆదేశాల ప్రకారం జిల్లాలో సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో ఎస్‌పి కృష్ణకాంత్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎస్‌పి మాటలు మనిషి కాదని చేతల మనిషి అని పేర్కొన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటుతో ఎక్కడ ఏదైనా జరిగితే క్షణంలో దానికి సంబంధించిన సమాచారం వస్తుందన్నారు. ఏదైనా నేరం జరిగితే వాకింగ్ చేయడం కూడా సులభం అవుతుందన్నారు. వీటివల్ల నేరాలు శాతం కూడా తగ్గేందుకు ఆకాశం ఉందన్నారు. ఎంతో సౌమ్యంగా ఉండే ఎస్‌పి కృష్ణకాంత్ జిల్లాకు రావటం ఎంతో అదృష్టమన్నారు. పవర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి 120 సంవత్సరాలు పూర్తయిందని, దాని పున:నిర్మాణంకు డీటెయిల్స్ రిపోర్ట్ ఇస్తే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసేలా తమవంతు చర్యలు తీసుకుంటామని ప్రజలు పోలీసులు హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు పాల్గొని అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు జరిగాయని చిన్నపిల్లలు వృద్ధులని చూడకుండా అనేక గోరాలు కూడా ఈ నియోజకవర్గంలో చోటు చేసుకున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అటువంటి అరాచకాలకు నేరాలకు చోటు లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కొన్ని అరాచక శక్తులు నేరాలను పెంచి పోషించాయన్నారు. అటువంటి వారిపై ఎస్‌పి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కోవూరు నియోజకవర్గంలోని కళాశాలలో పాఠశాలల ప్రాంతాల్లో వదిలి సమయాల్లో పోలీసులు ప్రత్యక్ష పెట్టాలని ఆమె ఎస్‌పికి సూచించారు.

మాట్లాడుతున్న ఎస్‌పి కృష్ణకాంత్

ఉద్యోగుల సంఘం సమితి ఎన్నికలు

ప్రజాశక్తి-ఉలవపాడు : ఆంధ్రప్రదేశ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం సమితి యూనిట్స్ కార్యవర్గ సమావేశం ఆదివారం సింగరాయకొండలోని యు.టి.ఎఫ్ కార్యాలయంలో ఎన్నికల అధికారిక మాజీ జిల్లా అధ్యక్షులు వై.పోలయ్య సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు, కందుకూరు, కొండేపి మూడు సమితిల ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు బొజ్జ.శ్రీనివాసరావు మండల ప్రజాపరిషత్ ఉలవపాడు, ప్రెసిడెంట్ షేక్.మహబూబ్‌బాషా జెడ్.పి.హెచ్.ఎస్ చాకిచర్ల, సెక్రటరీ కోట.నవీన్‌కుమార్ జెడ్.పి.హెచ్ఎస్ కె ఉప్పలపాడు, ట్రెజరర్ పొనుగోటి.శాంసన్ జెడ్.పి.హెచ్.ఎస్ పాకల, వైస్ ప్రెసిడెంట్ షేక్.ఆలీం మండల ప్రజా పరిషత్ కందుకూరు, వైస్ ప్రెసిడెంట్ పువ్వాడి.విజయ జెడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ సింగరాయకొండ, జాయింట్ సెక్రటరీ ఆత్మకూరి సుజాత మండల ప్రజా పరిషత్ ఉలవపాడు, కోఆప్షన్ మెంబర్. పాతకోట.వెంకట సాయికృష్ణ మండల ప్రజాపరిషత్ కందుకూరు, మహిళా అధ్యక్షురాలు. దొప్పా. మాధవి. మండల ప్రజా పరిషత్ ఉలవపాడు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-కోవూరు

యుటిఎఫ్, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, ఆశ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో కోవూరు పట్టణంలోని సీతా పోలయ్య భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవానికి యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు డి.పుష్పలత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన హరిత నేటి పురుషాధిక్య సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న అనేక వివక్షతల నుంచి ఎలా బయటపడాలో తెలియజేశారు. ఎంఇఒ వె.చెంచులక్ష్మి సమాజంలో ఇప్పటికీ అనేకమంది బాలలు విద్యకు నోచుకోవడం లేదని చదువు ఉంటేనే మహిళలకు గౌరవం దక్కుతుందని బాలికల విద్యను ప్రోత్సహించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుజాతమ్మ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఎటువంటి హామీలు నెరవేర్చలేదని పదేపదే వినతలు అందించిన లాభం లేదని ఉద్యోగులంతా పోరాటాలకు సిద్ధం కావాలని తెలియజేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందున్నారని మహిళలపై సమాజంలో జరిగే అమానవీయ ఘటనలను ఎదుర్కోవాలని, బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు భారతి, శైలజ, పలువురు మహిళా ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాజావలి, కె.నాగిరెడ్డి, కోవూరు కొడవలూరు, అల్లూరు, విడవలూరు నాయకులు విశ్వనాథ్, తిరుపాల్ సుజనాప్రసాద్, సుంకర వెంకటేశ్వర్లు, చేబ్రోలు వెంకటేశ్వర్లు మనోహర్, బండి వెంకయ్య, జయప్రకాష్, రమణ కుమార్, కీర్తన, వాణి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉద్యమానికి శుభపరిణామం

ప్రజాశక్తి-ఉదయగిరి : వేగతాలితో ప్రారంభమైన ఉదయగిరి జిల్లా ఉద్యమానికి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చొరవతో ఉద్యమంకు మొదటిగా ఉదయగిరికి రెవెన్యూ డివిజన్ ప్రస్తావన వినిపించడం శుభపరిణామమని జిల్లా ఉద్యమ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ప్రయివేటు స్కూల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ నేతలు వేణుగోపాల్, దస్తగిరి, అహ్మద్, రామిరెడ్డి, ఖాదర్ బాషా మాట్లాడుతూ ఉదయగిరి జిల్లా సాధన ఉద్యమానికి మరింత ఊతం అందించడానికి మీడియా సహకారం కావాలన్నారు. అనంతరం శాసనసభలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ రెవెన్యూ డివిజన్ సమస్యను తీసుకురావడంపై ఆయనను తన కార్యాలయంలో కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నేటి నుండి చేపట్టే కార్యక్రమాలపై మరింతగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగుతామని ఉద్యమ నేతలు తెలిపారు.

'ఉదయగిరి' సమగ్ర అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-వింజమూరు

ఉదయగిరి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని టిడిపి ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కూటమి నేతలతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అగ్రరాజ్యమైన అమెరికా నుండి వచ్చింది ఉదయగిరి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకేనని అది చేయలేని నాడు నేను విఫలమైనట్లేనని, ఇచ్చిన మాటకు కట్టుబడి రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నానని తెలిపారు. అధికారం చేపట్టిన 9 నెలల కాలంలోనే అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు తయారు చేసుకుంటూ, సుమారు రూ.150 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలియజేశారు. 9 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని క్లుప్తంగా వివరించారు. తనపై కొన్ని పత్రికలు ఛానల్స్, యూట్యూబ్ ఛానల్ వారు పనిగట్టుకొని అభూత కల్పనలో ప్రసారం చేస్తున్నారని అందులో వాస్తవం లేదన్నారు. ఎక్కడ అన్యాయం అక్రమాలు జరిగిన ఎట్టి పరిస్థితుల్లోనూ తాను సహించబోనని వారు తన దగ్గరకు వచ్చిన వారికి అండగా నిలుస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండలాల మండల కన్వీనర్లు, ముఖ్య నేతలు జనసేన బిజెపి నాయకులు మహిళా నేతలున్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్